సూర్య 18వ వసంతంలోకి
www.suryaa.com
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
గురువారం 10, ఏప్రిల్ 2025 పేజీలు - 8

# కులం పేరుతో దూషించిన వ్యక్తికి ఆరు నెలల జైలు శిక్ష ఐదువేల జరిమానా

మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని పలివేల గ్రామానికి దోమల మల్లయ్య తండ్రి తిరుపతయ్య అనే వ్యక్తిని 2019 సంవత్సరంలో పలివెల గ్రామానికి చెందిన వరికుప్పల వెంకయ్య వరికుప్పల నరసింహ అనే వ్యక్తులు అతని భూమిలోకి అక్రమంగా ప్రవేశించి కులం పేరుతో దూషించారని పిర్యాదు చేశారు. ఇట్టి విషయంలో విచారణ చేపట్టిన అప్పటి ఎస్సై శేఖర్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. క్షేత్ర స్థాయిలో అప్పటి నల్గొండ డిఎస్పి గంగారం విచారణ చేసి నల్గొండ ఎస్సీ, ఎస్టీ కోర్టులో చార్జి షీట్ దాఖలు చేశారు. పూర్య పరాలను పరిశీలించిన నల్గొండ ఎస్సీ, ఎస్టీ కోర్టు విచారణ చేయాగా నేరం రుజువయినందున ఇట్టి కేసులో నిందితులైన వెంకయ్య చనిపోగా వరికుప్పల నరసింహకు ఆరు నెలల జైలు శిక్ష ఐదువేల జరిమానా విధిస్తూ బుదవారం తీర్పు విధించినైనదని మునుగోడు ఎస్సై ఇరుగు రవి ఒక ప్రకటనలో తెలిపారు.

# ఆసుపత్రి నూతన భవన నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలి

## కలెక్టర్ ఇలా త్రిపాఠి





నిడమనూరు, మేజర్‌న్యూస్ : ప్రాథమిక ఆసుపత్రి నూతన భవన నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులు కాంట్రాక్టర్‌లను ఆదేశించారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం నూతన భవన నిర్మాణాన్ని సాధ్యమైనంత త్వరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. బుధవారం ఆమె ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పిహెచ్‌సి పాతబడిపోయి, పెచ్చులు ఊడిపోతున్నందున నూతన భవన నిర్మాణానాన్ని సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని8కొత్త భవనంలోకి ఆరోగ్య కేంద్రాన్ని మార్చవచ్చని, అందువలన ఈ నెలలోనే భవన నిర్మాణాన్ని పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని ఆమె కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నూతన భవన నిర్మాణ పనులను తనిఖీ చేశారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ఓపి, ఇన్ పేషెంట్, ఏ ఎన్‌సీ రిజిస్టర్‌లను, హై రిస్క్ చార్టును తనిఖీ చేసి అన్ని సక్రమంగా ఉండడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి నిడమనూరు 25 కిలోమీటర్ల దూరంలో ఉన్నందున అన్ని వైద్య సేవలను పిహెచ్‌సి ద్వారా అందించేందుకు డాక్టర్లు కృషి చేయాలని ఆమె సూచించారు. ప్రసవాల సంఖ్యను పెంచాలని చెప్పారు. ప్రస్తుతం నిడమనూరు పిహెచ్‌సి ద్వారా అందిస్తున్న వైద్య సేవలను ఆమె డాక్టర్ అరవింద్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి నూతన రేషన్ కార్డులకు వచ్చిన దరఖాస్తులు, ధరణి దరఖాస్తుల పై ఆరా తీశారు.నూతన రేషన్ కార్డులకు పెద్ద మొత్తంలో దరఖాస్తులు వచ్చేందుకు అవకాశం ఉన్నందున ఎప్పటి దరఖాస్తులు అప్పుడే పరిశీలించి విచారణ పూర్తి చేయాలని మిగతా 4లో

# పోషణ పక్షం కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేయాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



*నల్గొండ జిల్లా బ్యూరో*

పోషణ పక్షం- 2025 అమలులో భాగంగా ఈనెల 11న దేవరకొండలో నిర్వహించనున్న పోషణ పక్షం ప్రత్యేక కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. పోషణ పక్షం-2025 పై బుధవారం ఆమె తన క్యాంపు కార్యాలయంలో మహిళా శిశు సంక్షేమ, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. మహిళలు, గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లల్లో పోషణ లోపం లేకుండా ఉండేందుకు సరైన ఎదుగుదల ఉండేలా ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా అవగాహన కల్పించేందుకుగాను ప్రతి సంవత్సరం పోషణ అభియాన్ కింద పోషణ మాసోత్సవాలు, పక్షోత్సవాలను నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ఈ సంవత్సరం ఏప్రిల్ 8 నుండి పోషణ పక్షోత్సవాలు ప్రారంభమైన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమం అమలులో భాగంగా ఒక్కొక్క రోజు ఒక్కొక్క కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుంది. ఇందులో భాగంగా ఏప్రిల్ 8న అన్ని శాఖల అధికారులతో సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. చిన్నపిల్లలు, గర్భిణీ స్త్రీల బరువును తీయడం, గర్భిణీ స్త్రీల సంరక్షణ పై మిగతా 2లో

# ఉరుమడ్లలో చెరువు పనులను ప్రారంభించిన శాసనమండలి చైర్మన్



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలంలోని ఊరుమడ్ల గ్రామంలో గల ఊర చెరువు మరమ్మత్తుల పనులను బుధవారం శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోటి 18 లక్షల రూపాయల వ్యయంతో ఊర చెరువు మరమత్తు పనులు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఊరుమడ్ల గ్రామానికి లింకు గ్రామాలైన ఎలికట్టే, నేరడ చిన్న కాపర్తి రోడ్ల మరమ్మతు త్వరలో చేస్తామని, అంగన్వాడీ కేంద్రాల సొంత భవనాలకు శంకుస్థాపనలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీ నరసింహ, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు కోనేటి యాదగిరి, చెరుకు సైదులు, పోలగోని స్వామి, పల్లపు బుద్ధుడు, పట్ల జనార్ధన్, గుత్తా రవీందర్ రెడ్డి, గంగాపురం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాస పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 14 చివరి తేదీ

## - జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

*నల్గొండ జిల్లా బ్యూరో*



రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబిసి, ఈడబ్ల్యుఎస్ వర్గాలలోని నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కింద ఆర్థిక సహాయం అందించేందుకుగాను ఉద్దేశించి అమలు చేయనున్న రాజీవ్ యువ వికాస పథకానికి ఏప్రిల్ 14 లోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. యువత ఈ పథకానికి దరఖాస్తు చేసుకునేందుకుగాను, గ్రామాలు, మున్సిపల్ పట్టణ ప్రాంతాలలో టామ్ టామ్ నిర్వహించాలని ఆమె అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ జిల్లా, మండల స్థాయి అధికారులతో వివిధ అంశాలపై నిర్వహించిన టెలికాన్ఫరెన్స్ సందర్భంగా, రాజీవ్ యువ వికాస పథకం పై మాట్లాడుతూ ఈ పథకం కింద వ్యవసాయ అనుబంధ రంగాల పథకాలకు 21 నుండి 60 సంవత్సరాల వయస్సు ఉన్నవారు దరఖాస్తు చేసుకోవచ్చని, వ్యవసాయేతర పథకాలకు దరఖాస్తు చేసుకునేందుకు 21 నుండి 55 సంవత్సరాల వరకు వయస్సున్నవారు అర్హులని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో 1,50,000 వార్షిక ఆదాయం, మున్సిపల్ పట్టణ ప్రాంతాలలో 2 లక్షల వార్షిక ఆదాయం ఉన్న వారు ఈ పథకానికి అర్హులని వెల్లడించారు. ఈ పథకం కింద యూనిట్ పరిమితి 50 వేల నుండి 4 లక్షల వరకు ఉందని,50 వేల యూనిట్ కు దరఖాస్తు చేసుకున్న వారికి 100% సబ్సిడీ వస్తుందని, 50వేల ఒక రూపాయి నుండి లక్ష రూపాయల వరకు 90% సబ్సిడీ ఉంటుందని, 10% బ్యాంకు రుణం ఉంటుందని, లక్ష 1 రూపాయి నుండి 2 లక్షల రూపాయల వరకు 80% సబ్సిడీ, 20% బ్యాంకు రుణం ఉంటుందని, రెండు లక్షల నుండి నాలుగు లక్షల రూపాయల వరకు యూనిట్లకు 70 శాతం సబ్సిడీ, 30% బ్యాంకు రుణం ఉంటుందని తెలిపారు. చిన్ననీటిపారుదల పథకాలకు 100% సబ్సిడీ ఉంటుందని, అత్యంత దుర్భల సమూహాలకు లక్ష రూపాయలవరకు 90% సబ్సిడీ వస్తుందని ఆమె వెల్లడించారు. అభ్యర్థులు దరఖాస్తుతో పాటు, ఆయా యూనిట్లకు సంబంధించి ఆధార్ కార్డు, రేషన్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, పట్టాదారు పాస్ బుక్, సదరం ధ్రువీకరణ పత్రం, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, దుర్భల సమూహలైతే అలాంటి దృవపత్రం జత చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఒక కుటుంబానికి మిగతా 2లో

# కేంద్ర ప్రభుత్వం పెంచిన దరలు వెంటనే తగ్గించాలి



తిరుమలగిరి, మేజర్‌న్యూస్ : కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్, డిజీల్, పెట్రోల్ ధరలను తగ్గించాలని కోరుతూ తిరుమలగిరి మండల చౌరస్తాలో సిపిఐ మండల కమిటీ ఆధ్వర్యంలో ఖాళీ గ్యాస్ సిలిండర్‌లతో నిరసన చేసి ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి ఎల్లంల యాదగిరి మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి నాయకత్వంలో ఉన్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు, అధిక ధరలు పెంచి ప్రజల నడ్డి విరుస్తుందని అన్నారు. ప్రస్తుతం గ్యాస్ మీద అదనంగా 50 రూపాయలు ధర పెంచిందని అలాగే గ్యాస్, డిజీల్ ధరలు కూడా పెంచిందని తక్షణమే వాటిని తగ్గించాలని అన్నారు. మోడీ ప్రభుత్వం పేదలపై ధరలు పెంచి కార్పోరేట్లకు ప్రభుత్వ ఆస్తులను కట్టబెడుతుందని అన్నారు. పెంచిన ధరలు దించే వరకు సిపిఐ పార్టీ నాయకత్వం ప్రభుత్వంపై పోరాటాలు చేస్తామన్నారు. ఈ పోరాటంలో పేద మధ్య తరగతి ప్రజలు కలిసి రావాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా దేశంలో బిజెపి ప్రభుత్వం మతోన్మాదాన్ని రెచ్చగొట్టే దేశంలో శాంతి భద్రతలకు భంగం వాటిల్లే విధంగా చేస్తుందని అన్నారు. ఎదురు కాల్పుల పేరుతో బూటకపు ఎన్‌కౌంటర్‌లను చేస్తుందని ఖండించారు. ప్రశ్నించే గొంతులను కోస్తుందని మార్చి 30వ తారీకు వరకు ప్రజల కోసం వారి హక్కుల కోసం పోరాడే మావోయిస్టులను అంతం చేస్తామని విప్లవకారులు లేని భారతదేశంగా చేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా శబ్దం చేస్తున్నారని అన్నారు. ఇలాంటి బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు పోరాటాలు చేయాలని ఈ పోరాటంలో ప్రజలంతా కలిసి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఫయాజ్, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి తిపిరాల శ్రీకాంత్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఇక్బాల్, ప్రజా నాట్య మండలి జిల్లా అధ్యక్షులు జంపాల మల్లయ్య, రైతు సంఘం మండల అధ్యక్షుడు సట్టు నర్సయ్య, కనుక అశోక్, ఎల్లంల సైదులు, ఎల్లంల కొమరయ్య, కుదురుపాక ఉప్పలయ్య పాల్గొన్నారు.

### బాలె అనుబంధ కుటుంబాల ఐక్య వేదికకు

# ఆర్థిక సహాయం అందించిన పలువురు ప్రముఖులు



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని అన్నారం గ్రామంలో బాలె కుటుంబ సభ్యులందరు కలిసి తమ అభివృద్ధి కొరకు బాలె అనుబంధ కుటుంబాల ఐక్య వేదికను ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ ఐక్య వేదిక ఆర్థిక అభివృద్ధి కొరకు దాతలను కోరగా పలువురు ఆర్థిక సహాయం అందించారు. ఆర్థికసహాయం అందించిన వారిలో అంజపల్లి నాగమల్లు సిఐ 10 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. మిట్టగడుపుల అనోక్ మాజీ సర్పంచ్ 15 వేల రూపాయలు విలువ గల నాలుగు వంట గిన్నెలు ఇప్పించడం జరిగింది. పుసపెల్లి వెంకన్న 5000, వేణుమాధవ్ లాయర్ 10,000 రూపాయలను ఇచ్చిన వారిలో ఉన్నారు. వారి సేవా దృక్ఫధానికి ఐక్య వేదిక సంఘం వారు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత



చిట్యాల, మేజర్‌న్యూస్ : రోడ్డు ప్రమాదాల నివారణకు మిషన్ త్రిబుల్ ఆర్ (రోడ్డు సేఫ్టీ, రోడ్డు రూల్స్, రోడ్డు రెస్పాన్సుబులిటీ) కార్యక్రమం ద్వారా చిట్యాల మండల కేంద్రంలో బుధవారం అవగాహన కార్యక్రమం ఎస్పీ శరత్చంద్ర పవర్ ఆదేశాల మేరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నార్కట్ పల్లి సీఐ కే.నాగరాజు, చిట్యాల ఎస్ఐ ఎన్ ధర్మ మాట్లాడుతూ ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా, రోడ్డు నియమాలు నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల బారిన పడకుండా ఉండాలని అన్నారు. ప్రమాదాలు ఎక్కువగా అతివేగంగా వాహనాలు నడుపుతూ అనేక ప్రమాదాలకు గురి అవుతున్నారని, బైకులు నడిపేటప్పుడు హెల్మెట్ ఖచ్చితంగా వాడాలని కార్ డ్రైవింగ్ చేసేటప్పుడు సీట్ బెల్ట్ కచ్చితంగా వాడాలని అన్నారు .ఏదైనా కార్యక్రమానికి వెళ్ళాలంటే ముందుగానే బయలుదేరడం మంచిది అన్నారు.వాహనాలు నడిపే సమయంలో తమ ప్రాణాలనే కాకుండా తమపై ఆధారపడి కుటుంబ సభ్యులను దృష్టిలో వుంచుకొని వాహనాలను నడుపుతూ సురక్షితంగా గమ్యస్థానం చేరుకోవాలని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు కావలసిన తగు చూచనల పైన గ్రామ ప్రజలు తమ దృష్టికి తీసుకొస్తే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని అన్నారు. ప్రతి గ్రామంలో ప్రమాదాల నివారణకు విలేజ్ రోడ్ సేఫ్టీ కమిటీ ఏర్పాటు చేయడం జరుగుతుందని వారు ప్రమాదాలకు గల కారణాలు నివారణకు తీసుకోవాల్సిన చర్యలు ప్రమాదాల జరిగినప్పుడు తక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అనంతరం ప్రమాదాలు గురైనప్పుడు సి.పి.ఆర్ గురించి అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీఐ కే నాగరాజు, ఎస్సైలు ఎన్ ధర్మ, వెంకటేశ్వర్లు, పోలీసు కళా బృందం గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బుసిరెడ్డి పాండన్న

హాలియా, మేజర్‌న్యూస్ : హాలియ మున్సిపాలిటీ పరిధిలో గల చైతన్య ఫంక్షన్ హాల్ నందు వధూవరులు మేకపోతుల వేణుగోపాల్ రెడ్డి-హారికలను ఆశీర్వదించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండన్న. వీరితో పాటు ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవల్లి దిలీప్ కుమార్ రెడ్డి, మాజీ వైస్ యంపిపి తిరుమలనాథ గుడి మాజీ చైర్మన్ బుర్రి రామిరెడ్డి,హాలియ ఆలయ ధర్మకర్త పిట్టల శంకర్, చామల మధుసూదన్ రెడ్డి, అబ్దుల్ కరీం,గజ్జల నాగార్జున రెడ్డి, ఇస్రం లింగస్వామి, పోలోజు రమేష్ చారి, గజ్జల శివారెడ్డి,కొప్పెర వెంకట్, కృష్ణ, సంతోష్,వి.శ్రీనివాస్, వేణు,కరుణాకర్,సైదులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# పోషణ పక్షం కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

భర్తలతోపాటు, ప్రజలకు గ్రామస్థాయిలో అవగాహన కల్పించడం, అలాగే రెండు సంవత్సరాల కంటే తక్కువ వయసున్న పిల్లల పెరుగుదల, పర్యవేక్షణ, అంగన్వాడీలు, ఆశ, ఏఎన్‌ఎంలు ఇళ్లను సందర్శించడం ద్వారా తల్లిపాల ఆవశ్యకతపై అవగాహన కల్పించడం, అనుబంధ ఆహార పద్ధతులను, వ్యాధి నిరోధకత గురించి తెలియజేయడం, మొదటి వెయ్యి రోజుల్లో పోషకాహారం యొక్క ప్రాముఖ్యతను, గర్భిణి స్త్రీలు, పాలిచ్చే తల్లులకు మరియు సంరక్షకులతో కమ్యూనిటీ సమావేశాలు నిర్వహించడం, పరిశుభ్రత పై అవగాహన, శిశువులకు ఇన్ఫెక్షన్లు రాకుండా నివారించడంపై అవగాహన, రక్తహీనతపై కౌమార బాలికలు, గర్భిణీ స్త్రీలు, ఆరు సంవత్సరాలలోపు పిల్లలకు రక్త హీనత నివారణకై రక్త పరీక్షల నిర్వహణ, అవగాహన, స్థానికంగా లభ్యమయ్యే ఆహార పదార్థాలు, చిరుధాన్యాల ఉపయోగం, వాటిపై కార్యక్రమాల ఏర్పాటు, పోషణ ట్రాకర్ తదితర అంశాలపై అవగాహన కల్పించడం జరుగుతుంది. ఇందుకు దేవరకొండ డివిజన్లో మహిళలు, బాలింతలు, గర్భిణి స్త్రీలు, చిన్నపిల్లలకు అవగాహన కల్పించేందుకుగాను ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతున్నది. ఈ కార్యక్రమానికి గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్న పిల్లల తల్లులు, అలాగే వారి భర్తలు, తల్లిదండ్రులు అందరూ హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందులో భాగంగా అవసరమైన సౌకర్యాలన్నీ కల్పించాలని చెప్పారు. ప్రత్యేకించి మిల్లెట్స్ పై అవగాహన కల్పించాలన్నారు. పిల్లల్లో ఒబిసిడి తగ్గించడం, పనిచేసే మహిళల్లో పిల్లలను అంగన్వాడి కేంద్రాలలో చేర్చే విధంగా క్రష్‌లు ఏర్పాటు చేయడం, బరువు తక్కువ ఉన్న పిల్లల బరువు, ఎదుగుదల, తీసుకోవాల్సిన పోషకాహారం, జాగ్రత్తలపై అవసరమైన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చార్టులు, అవగాహన కల్పించే వక్తలను గుర్తించాలని ఆదేశించారు. జిల్లా సంక్షేమ అధికారిని కృష్ణవేణి, ఆర్డీవోలు అశోక్ రెడ్డి, రమణా రెడ్డి, శ్రీదేవి, జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ కోటేశ్వరరావు, డిఆర్‌డిఓ శేఖర్ రెడ్డి, ఏపీడి శారద, ఉపవైద్యాధికారి వేణుగోపాల్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల ఇన్చార్జి అధికారి రాజేష్, సిపిఓ తదితరులు ఈ సమస్య సమావేశానికి హాజరయ్యారు.

# రాజీవ్ యువ వికాస పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 14 చివరి తేదీ

(మొదటిపేజీ తరువాయి)

ఐదేళ్ల కాలంలో ఒకే సంక్షేమ పథకానికి మాత్రమే ఈ పథకం వర్తిస్తుందని ,మొదటి సారి ఈ పథకం కింద దరఖాస్తు చేసుకున్న వారికి, మహిళలు, దివ్యాంగులు, తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారు, ఎస్సీ, ఎస్టీ ఉపకులాల వారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు పూర్తి చేసిన దరఖాస్తు ఫారాలను ధృవపత్రాలతో జత చేసి సంబంధిత ఎంపిడిఓ కార్యాలయాలలో మున్సిపల్ పట్టణ ప్రాంతాలలో అయితే మున్సిపల్ కార్యాలయంలోని ప్రజాపాలన సేవా కేంద్రాలలో అందజేయాలని పేర్కొన్నారు. గతంలో ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న వారు అన్ని పత్రాలను జత చేసి దరఖాస్తులను ఎంపీడీవో కార్యాలయం లేదా మున్సిపల్ కార్యాలయాలలోని ప్రజాపాలన సేవా కేంద్రాలలో ఇవ్వాలని తెలిపారు. రాజీవ్ యువ వికాస పథకానికి వచ్చిన దరఖాస్తులు అన్నింటిని పరిశీలించిన మీదట మండల స్థాయి కమిటీ జాబితాను ఎంపిక చేసి జిల్లా స్థాయికి పంపిస్తుందని, జిల్లా స్థాయి కమిటీ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జాబితాను పరిశీలించిన అనంతరం లబ్ధిదారులను ఎంపిక చేస్తుందని ఆమె తెలిపారు. అందువల్ల జిల్లాలోని అర్హత ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఈబిసీ వర్గాల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# నర్రా రాఘవరెడ్డి పాటల సిడి ఆవిష్కరణ

చిట్యాల, మేజర్‌న్యూస్ : దివంగత మాజీ శాసనసభ్యులు నర్రా రాఘవరెడ్డి ప్రజా కళాకారుడి గా ప్రజల సమస్యల పరిష్కారానికి జీవితం అంతా కృషి చేసిన ఆయన సేవలు మరువలేనివి అని సినీ గేయ రచయిత అభినయ శ్రీనివాస్ అన్నారు.చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలో నర్రా రాఘవరెడ్డి పేరున కవి ఏబూషి నర్సింహా రాసిన పాటల సీడీని బుధవారం నాడు ఆవిష్కరించిన సభలో ఆయన మాట్లాడారు. రాఘవరెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో గేయ రచయిత అంబటి వెంకన్న తో పాటు పాల్గొని ఆవిష్కరించారు.పల్లెలలో ప్రజల బాధలు కళ్ళార చూసిన రాఘవరెడ్డి పల్లె సుద్దుల ద్వారా ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజలను చైతన్య పరిచేవారని కొనియాడారు.చట్ట సభల్లో ప్రజల గొంతు వినిపించిన రాఘవరెడ్డిని ఉమ్మడి రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు మరిచిపోలేరని చెప్పారు.రాఘవరెడ్డి పేరున పాట వ్రాసిన ఏబూషి నర్సింహా ను,పాట సిడీ కి సహకారం అందించిన నర్రా ప్రవీణ్ రెడ్డి, వేణు గోపాల్ రెడ్డి లను ఆయన అభినందించారు.రచయిత అంబటి వెంకన్న మాట్లాడుతూ ప్రజల పక్షపాతి, ఎర్ర జెండా ముద్దుబిడ్డ నర్రా రాఘవరెడ్డి గురించి ఎంత చెప్పినా తక్కువే అని అన్నారు.చింతపల్లి క్రిష్ణయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య,మల్లం మహేష్,జిట్ట సరోజ, నర్రా ప్రవీణ్ రెడ్డి, వేణు గోపాల్ రెడ్డి,బూరుగు గోపి క్రిష్ణ మండల నాయకులు అరూరి శ్రీను, కత్తుల లింగస్వామి,నర్రా కిశోర్ రెడ్డి,రాచకొండ శ్యాం సుందర్, శీలా రాజయ్య, బూరుగు శ్రీను, శంకర్, క్రిష్ణ వేణి, విజయ్ కుమార్, రాచకొండ అండాలు, రమేష్, శేఖర్,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



# దాతను సన్మానించిన ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు గ్రామానికి చెందిన ఏనుగుతల చంద్రయ్య వసంత దంపతులు 50 వేల రూపాయల విలువ గల సౌండ్ సిస్టమ్ ను బహూకరించగా బుధవారం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ గ్రామానికి సేవ చేయడంతో పాటు పాఠశాలకు, విద్యార్థులకు చేయూతనిస్తూ వారి ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేయడానికి సహకరిస్తున్న చంద్రయ్య దంపతులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం దాత చంద్రయ్య గ్రామంలోని పెద్ద మేతరులకు 12 డప్పులను బహూకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీరామదాసు మాధవి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ధరావత్ భాగ్యలక్ష్మి, సామ నవేందర్ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ధర్మారపు వెంకటమ్మ, గ్రామస్తులు ఏనుగుతల కృష్ణ, దంతాల వెంకటయ్య, ఇరుగు శ్రీరాములు, కొంగలి బిక్షం, ధర్మారపు మహేష్, మల్లయ్య, ఇరుగు నాగయ్య, శ్రీను, సూరారపు శ్రీను, గ్రామ పెద్దలు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్ బంకులు గ్యాస్ ఏజెన్సీ పై చర్యలు తీసుకోవాలి

### ప్రజా పంపిణీ పై లేని పౌరసరపర అధికారుల పర్యవేక్షణ



మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూరు మున్సిపాలిటీలో ఇష్ట రాజ్యంగా వ్యవహరిస్తున్న పెట్రోల్ బంకులు, గ్యాస్ ఏజెన్సీ పై చర్యలు తీసుకోవాలని తెలంగాణ వినియోగదారుల సంఘాల సమాఖ్య(క్యాట్కో) కార్యదర్శి పోచం సోమయ్య డిమాండ్ చేశారు. ఇట్టి విషయం పై బుధవారం ఇన్చార్జి తహశీల్దార్ ఉపేందర్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం పత్రిక విలేకరులతో మాట్లాడుతూ మోత్కూర్ లో ఉన్న అన్ని పెట్రోల్ బంకులలో తరచుగా పెట్రోలు, డీజిల్ లేకపోవడం వల్ల వాహనదారులు, వ్యవసాయదారులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, ఈ విషయంపై పలుమార్లు పౌరసరపర అధికారులకు ఫిర్యాదు చేసిన చర్యలు లేవని అన్నారు. గ్యాస్ ఏజెన్సీ ప్రైవేటు కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ గ్యాస్ వినియోగదారులకు బిల్లు ఇవ్వకుండా ఎక్కువ డబ్బు వసూలు చేస్తున్నారని, డోర్ డెలివరీ చార్జి తీసుకొని కూడా ఇంటి వద్ద గ్యాస్ సరఫరా చేస్తలేరని, హోటల్ లో విచ్చలవిడిగా డొమెస్టిక్ సిలిండర్లను బ్లాక్ రేట్‌లో అమ్ముతున్నారని అన్నారు. ఈ సంస్థల పై పౌరసరఫరాల అధికారులు మామూళ్ల మత్తులో ఉండటంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా చర్యలు తీసుకొని ఎడల వినియోగదారులతో జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వినియోగదారుడు చేకూరి మల్లేష్ తదితరులు ఉన్నారు.

# దళారులను నమ్మి మోసపోవద్దు

### దొంతం అలివేలు సంజీవరెడ్డి

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : రైతులు వరి పంట అమ్మకాలకు సంబంధించి దళారులను నమ్మి మోసపోవద్దని మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు



సంజీవరెడ్డి అన్నారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశానుసారం బుధవారం వారు యరగండ్లపల్లి గ్రామంలో ఐకెపి సెంటర్‌ను ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకెపి కేంద్రంలోనే రైతు వరి పంటను విక్రయించి ప్రభుత్వం కల్పిస్తున్న కనీసం మద్దతు ధరను పొందాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బక్క శ్రీనివాసులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి సాహస్, మాజీ చైర్మన్ అనిల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి పాశం సురేందర్ రెడ్డి, మేతరి యాదయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జమ్ముల వెంకటేష్ గౌడ్, మాజీ సర్పంచులు మాదం శాంతమ్మ వెంకటయ్య, మార్నేని లుర్థయ్య, కుంభం శ్రీనివాస్ రెడ్డి, వెనమల్ల నరసింహ, మాజీ ఎంపిటిసి వెంకటంపేట బాలయ్య, పాక్స్ డైరెక్టర్ బాయికాడి ఏడుకొండలు గౌడ్, వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీలత, పంచాయతీ కార్యదర్శి శ్రావణ్ కుమార్, ఏపీఎం వెంకటేష్, మాతంగి నవీన్, ఎంపీటీసీలు, కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు రైతులు హాజరయ్యారు.

# బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలను పట్టించాలి

### - ఐసిడిఎస్ సూపర్‌వైజర్ మీర్యాల నాగమణి

### - పలివెలలో పోషణ పక్వాడ



మునుగోడు, మేజర్‌న్యూస్ : బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలను పట్టించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ మీర్యాల నాగమణి గర్భిణీ మహిళలకు సూచించారు. బుధవారం మండలంలోని పలివెలలో పోషణ పక్షంలో భాగంగా తల్లులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లులకు 1000 రోజుల ప్రాముఖ్యత గురించి వివరించారు. గర్భిణీ దశ ప్రారంభం నుండి మొదలుకొని బిడ్డ రెండు సంవత్సరాల వరకు వచ్చేంత వరకు ఎంతో కీలకమైనదని తెలిపారు. తల్లిపాలు గురించి, వ్యాధి నిరోధక టీకాల గురించి, బిడ్డ పెరుగుదల గురించి తీసు కోవలసిన పోషకాహారం గురించి, వివరించారు. అలాగే గృహ సందర్శన ద్వారా తల్లిపాల ఆవశ్యకత గురించి వివరించారు . ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్ సోమయ్య, అంగన్వాడీ టీచర్స్ ప్రమీల, అరుణ, పుష్పలత ఆశా వర్కర్లు సంఘ బంధం లీడర్లు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

# ఆదర్శ జీవి చంద్ర రాజేశ్వరరావు ఆదర్శాలను ముందుకు తీసుకెళ్లాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు

భువనగిరి, మేజర్‌న్యూస్ : జిల్లా కేంద్రంలోని సిపిఐ పార్టీ కార్యాలయం ఆవరణలో భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి ప్రజల నాయకులు ఆదర్శ జీవి చంద్ర రాజేశ్వరరావు 31వ వర్ధంతిని ఘనంగా నిర్వహించినారు. వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించిన అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటాన్ని ముందుకు నడిపించాలని, 1944 భువనగిరిలో జరిగిన మొదటి ఆంధ్ర మహాసభలో పాల్గొన్నారు. నిజాం వ్యతిరేక ఉద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొన్నారని తెలంగాణలోని పలు ప్రాంతాలలో పర్యటనలు చేసి దళాలను చైతన్యపరిచినాలని వారి జీవితంలో పార్టీ నిర్మాణానికి అధిక ప్రాధాన్యతను ఇచ్చారని అన్నారు. భారతదేశానికి పార్టీ ప్రధాన కార్యదర్శి ఎన్నికల తదుపరి పార్టీ అంతర్గత విషయాలు క్రమశిక్షణతో ముందుకు వెళ్లారని పలు రాష్ట్రాలలో భూ ఆక్రమణ పోరాటాలు నిర్వహించి వేల ఎకరాలను పంపిణీ చేయించారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్, కొల్లూరి రాజయ్య, పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, ప్రజాసంఘాల నాయకులు దాసరి లక్ష్మయ్య ఉప్పుల కొమురయ్య, ఎలగందుల అంజయ్య, జక్కదయాకర్ రెడ్డి, తెడ్డు ఆంజనేయులు, నరిగె యాదయ్య, బోదాసు స్వామి తదితరులు శ్రద్ధాంజలి ఘటించిన వారిలో ఉన్నారు.

# సిఎం సహాయ నిధి చెక్కు అందజేత

మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని సింగారం గ్రామానికి చెందిన జిను కుంట్ల సునీత ఇటీవల అనారోగ్యానికి గురి అయి ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరు అయిన రూ.17,500 రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును బుధవారం ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి లబ్ధిదారునికి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారుడు సునీత ఆమె భర్త సత్యంలు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చండూర్ మార్కెట్ డైరెక్టర్ కుంభం చెన్నారెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ పోగుల ప్రకాష్, సింగారం గ్రామం తాజా మాజీ ఉప సర్పంచ్ పల్లి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### సర్వే నంబర్ 266లో నెలకొన్న

# భూ వివాదంపై విచారణ చేపట్టిన అధికారులు

### - జెసి ఆదేశాల మేరకు ఏర్పాటైన ఐదుగురు ఉన్నతాధికారులు కమిటీ సభ్యులు పరిశీలన

మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు మండల కేంద్రంలో చౌటుప్పల్ రోడ్డులో ఉన్న శ్రీ సాయి టౌన్ షిప్‌లో సర్వే నెంబర్ 266/లు లో ఉన్న 20 గుంటల భూమి లో గత కొంత కాలంగా నెలకొన్న భూ వివాదంపై నల్లగొండ జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ ఆదేశాల మేరకు బుధవారం ఐదుగురు జిల్లా ఉన్నతాధికారులతో ఏర్పాటైన కమిటీ సభ్యులు అట్టి భూమిని పరిశీలించారు. ఐదుగురు జిల్లా ఉన్నతాధికారులతో ఏర్పాటైన కమిటీలో చండూర్ ఆర్డీవో, డిపిఒ, ఏడి ఎస్ఎల్ఆర్ సర్వే, ఆర్ అండ్ బి నల్గొండ ఈఈ, డిటిసిపి జిల్లా అధికారి పూర్తిస్థాయిలో రీ సర్వే చేయించారు. మరో రెండు రోజుల్లో సర్వే పూర్తి నివేదికను జాయింట్ కలెక్టర్ కు అందజేయనున్నట్లు విశ్వసనీయ సమాచారం. సుమారు మూడు గంటలకు పైగా సర్వే చేసిన అధికారులు వెంచర్ ముందు భాగంలో ఆర్ అండ్ బి డబుల్ రోడ్డు ఒకటి ఉన్నదా లేక రెండు రోడ్లు ఉన్నాయా అనే అంశాన్ని అధికారులు తమ విచారణ ద్వారా తేల్చనున్నారు.

# బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ గోడపత్రిక విడుదల

### - కొల్లూరి మల్లేశ

భువనగిరి, మేజర్‌న్యూస్ : ఏఐటియుసి అనుబంధ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా మూడవ మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో రెడ్డి గట్టు శేషయ్యనగర్‌లో వాల్‌పోస్టర్లు గోడపత్రాలను విడుదల చేశారు. ఈ గోడపత్రికలను విడుదల చేసిన అనంతరం భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కొల్లూరి మల్లేశ మరియు బీరకాయల మల్లేశ మాట్లాడుతూ రాష్ట్రంలో నిర్మాణరంగం చాలా కీలకమైందని, నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టం తీసుకురావాలని, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఎన్నో పోరాటాలు నిర్వహించడంతో, 1996 సంవత్సరంలోనే భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టాన్ని తీసుకురావడం కోసం కృషి చేయడం జరిగింది అని తెలిపారు. ఆన్లైన్ విధానం ప్రవేశపెట్టిన తర్వాత పనిచేసే కార్మికులకు తంబు పడక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని తంబో విధానం రద్దు చేసేందుకు పోరాటం నిర్వహించాలని అన్నారు. మోటకొండూరులో ఈనెల 15వ తేదీన జరిగే మూడవ జిల్లా మహాసభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొట్ల జహంగీర్, వంగపల్లి నరసింహ, వంగపల్లి అశోక్, ఎండి పెద్దకాజా, బీరకాయల రాములు, జివిలిక పల్లి గణేష్, దామెర మురళి గజరాజు వెంకటేష్ బీరకాయల మధు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





మోత్కూర్, మేజర్‌న్యూస్ : భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవంను బుధవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మోత్కూర్ బూతు నెంబర్ 1లో బూత్ అధ్యక్షులు జినుకల దశరథ పార్టీ జెండాను ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేసి పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం గమ్ చలో బస్తీ చలో కార్యక్రమంలో భాగంగా బిజెపి పట్టణ అధ్యక్షురాలు చాడా మంజుల ఆధ్వర్యంలో ముదిరాజ్ భవన్ ఏరియా కాలనీలో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ రేషన్ షాప్‌లో ఉచితంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యంతో వండిన భోజనాన్ని బూత్ అధ్యక్షులు జినుకల దశరథ లావణ్య ఇంట్లో బిజెపి నాయకులు, కార్యకర్తలు తినడం జరిగినది. ఈ కార్యక్రమంలో రైల్వే బోర్డు మాజీ మెంబర్ కొణతం నాగార్జునరెడ్డి, జిల్లా కోశాధికారి గుజ్జ సోమనర్సయ్య, జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్, దొంతి నర్సింహారెడ్డి, పోచం సోమయ్య నియోజకవర్గ కో కన్వీనర్ కూరాకుల వెంకన్న, చేకూరి మల్లేశం, మరాఠీ విజయలక్ష్మి, మధు, సోమేశ్వరి, ఎడ్ల రాము, ముత్తినేని తిరుమలేష్, కందుకూరి ప్రకాష్, టంగుటూరి వెంకన్న, తీగల శ్రీధర్ గౌడ్, పురుగుల కృష్ణ, మాసిరెడ్డి, బీసు మధు తదితరులు పాల్గొన్నారు.

**రాజపేట :** భారతీయ జనతా పార్టీ ఆవిర్భవించి 45 సంవత్సరాలు పూర్తి చేసుకున్న



సందర్భంగా రాజపేట మండలం బొందుగుల గ్రామంలో బుధవారం భారతీయ జనతా పార్టీ జెండాను ఆవిష్కరించారు. అంతకుముందు గ్రామంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్ హాజరై ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు అశోక్ గౌడ్ మాట్లాడుతూ మోదీ సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శనీయమని, భారతీయ జనతా పార్టీ పేదల కోసం పనిచేసే పార్టీ సబ్బండ వర్గాలకు సంక్షేమ ఫలాలు అందించాలన్న సంకల్పంతో అంత్యోదయ సిద్ధాంతంతో పనిచేస్తుందని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ సత్తా చాటాలని అన్నారు. జమిలి ఎన్నికల గురించి ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాలని తిప్పి కొట్టాలన్నారు. భారత రాజ్యాంగాన్ని గౌరవించే పార్టీ భారతీయ జనతా పార్టీ అనే ఆ రాజ్యాంగాన్ని రాసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓడించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ, 70 సంవత్సరాలు పరిపాలించి కనీసం అంబేద్కర్‌కు భారతరత్న కూడా ఇవ్వలేని కాంగ్రెస్ పార్టీ బీజేపీ గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మేకల రమేష్, కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కౌన్సిలింగ్ మెంబర్ వీరయ్య సీనియర్ నాయకులు శీలం పాపిరెడ్డి, చాపురాం శ్రీశైలం, మెండు భగవాన్ రెడ్డి, గుజ్జు రామచంద్రం, నగేష్ యాదవ్, మార్క శివ, ముత్యం రాజు, శ్రీకాంత్, రాజు ఆంజనేయులు, అమరాజు సిద్దులు, శ్రీనివాస్, నర్సింలు, అజిత్, శ్రీరామ్, భాస్కర్, కుమార్, శ్రవణ్, కాకల్లా నవీన్, పోచయ్య, వెంకటేష్, పుల్లయ్య, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# పేదల కోసం నిరంతరం పనిచేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు నిలుస్తుందని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. బుధవారం యాదగిరిగుట్ట పట్టణంలోని బీర్ల నివాసంలో ఆయన ఆలేరు నియోజకవర్గంలోని 8 మండలాలకు చెందిన సుమారు 470 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకున్నప్పుడు వారికి ఆర్థికంగా తోడ్పాటు అందించేందుకు పెద్ద ఎత్తున సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందిస్తున్నామని అన్నారు. అనారోగ్యానికి గురైన పేదలు కూడా మంచి నాణ్యమైన వైద్యాన్ని అందుకునేలా తాము సహకరిస్తున్నామన్నారు. పేదల కోసం నిరంతరం పనిచేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. అదేవిధంగా గత కొద్దికాలంలోనే ఆలేరు నియోజకవర్గం లో సుమారు 4500 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా చేయూతను అందించమని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఆలేరు నియోజకవర్గానికి వచ్చాయని ఇందుకు సహకరించిన ముఖ్యమంత్రికి, మంత్రులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. ఆలేరు నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తమది ప్రజా ప్రభుత్వమని ప్రజల కోసమే పని చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో 8 మండలాల నుండి వచ్చిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారుల పాల్గొన్నారు.

## నర్రా రాఘవరెడ్డి జీవితం

# నేటి రాజకీయ నాయకులకు ఆదర్శప్రాయం



చిట్యాల, మేజర్‌న్యూస్ : అమరజీవి నర్రా రాఘవరెడ్డి జీవితం నేటి రాజకీయ నాయకులకు, యువతకు ఆదర్శప్రాయం అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్యలు అన్నారు. చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలో బుధవారం నర్రా రాఘవరెడ్డి వర్ధంతి సందర్భంగా సిపిఎం ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. పేదల హక్కుల కోసం నిరంతరం పోరాడిన యోధుడు నర్రా రాఘవరెడ్డి అని కొనియాడారు.ప్రజా ఉద్యమాలే ఊపిరిగా జీవించిన రాఘవ రెడ్డి సర్పంచ్ స్థాయి నుంచి ఆరు పర్యాయములు నకిరేకల్ ఎమ్మెల్యేగా గెలుపొంది, అన్ని వర్గాల ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న మహానేత అని అన్నారు.ఆయన ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లం మహేష్,జిట్ట సరోజ,జెల్లల పెంటయ్య, మండల నాయకులు అరూరి శ్రీను, కత్తుల లింగస్వామి, రాచకొండ శ్యాం సుందర్, శీలా రాజయ్య,నెలికంటి నర్సింహా, బొబ్బిలి సుధాకర్ రెడ్డి, కల్లూరి కుమారస్వామి, మెట్టు నర్సింహా, పంది నరేష్, మాదరగోని వెంకన్న, కోనేటి రాములు, కందగట్ల గణేష్, గ్రామ మాజీ సర్పంచ్ బూరుగు క్రిష్ణ వేణి, కార్యదర్శి శ్రీను, వివిధ ప్రజా సంఘాల నాయకులు నర్రా కిశోర్ రెడ్డి, రమేష్, శేఖర్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వయం శక్తితో అన్ని రంగాలలో ముందుకు వెళ్లాలి

## పిల్లి రామరాజు యాదవ్



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : బుధవారం గుర్రంపోడ్ మండల కేంద్రంలోని నాంపల్లి రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన బాలాజీ డయాగ్నస్టిక్ అండ్ క్లినికల్ ల్యాబ్‌ను బీజేపీ రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజుయాదవ్, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత స్వయం శక్తితో ఎదిగి వ్యాపార రంగంలో రాణించాలని అన్నారు. కొప్పోలు గ్రామానికి చెందిన బాలాజీ డయాగ్నస్టిక్ సెంటర్ ప్రొప్రైటర్ మంటిపల్లి బాలాజీ యాదవ్ గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు తక్కువ ఖర్చుతో వివిధ రకాల వైద్య సంబంధిత పరీక్షలను అందించాలని అనుకోవడం అభినందనీయమని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ వజ్జ ధనుంజయ, మండల బీజేపీ అధ్యక్షుడు మామిడి వినోద్, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు నాగులవంచ తిరుపతిరావు, మేకల వెంకట్ రెడ్డి, రామగిరి అనిల్ రావు,షేక్ సిరాజ్, ఇనుపాముల రామారావు,నాగులవంచ నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో

# జై బాపు, జై బీం, జై సంవిధాన్ కార్యక్రమం



భువనగిరి, మేజర్‌న్యూస్ : జై బాపు, జై బీం, జై సంవిధాన్ కార్యక్రమం భువనగిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, కోఆర్డినేటర్ సంధ్యా రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ అమిత్ షా, బీజేపి పార్టీ గాంధీని రాజ్యాంగాన్ని అంబేద్కర్‌ని అవమాన పరిచిందని అన్నారు. బీజేపీ పార్టీ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ, ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తూ రాజకీయ మనుగడ కోసం విద్వేషాలను రెచ్చగొడుతుందాన్నారు. గాంధీ అంబేద్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు. ప్రజలను మేల్కొలిపి చెప్పడం ఈ ప్రచారం యొక్క ముఖ్య లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆవేష్ చిస్తీ, కాంగ్రెస్ బిసి సీనియర్ నాయకులు ప్రమోద్ కుమార్, తంగళ్ళపల్లి రవికుమార్, బండ శ్రీకాంత్, చిక్కుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రి నూతన భవన నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

ఆమె తహసిల్దార్ కృష్ణయ్యను ఆదేశించారు. అంతేకాక రబీ ధాన్యం కొనుగోలు కు ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలు, వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు .రైతులకు ఇబ్బంది కలగకుండా అన్ని కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని, కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడమే కాకుండా, జాప్యం లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేసి ఎప్పటికప్పుడే మిల్లులకు పంపించాలని సూచించారు.

# ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



మోతె, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని మోతె, హుస్సేనబాద్, విభలాపురం, కొత్తగూడెం, తుమ్మలపల్లి గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మోతే మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి. ఇట్టి కార్యక్రమంలో మోతె మండల అధికారులు తహసీల్దార్ శ్రీకాంత్, ఎంపీడీవో ఆంజనేయులు, ఏఓ అరుణ, ఆర్ఐ రమేష్, ఏపిఎం వెంకయ్య, సీసీ శ్రీనివాస్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు గట్టికొప్పుల వీర రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

**తిరుమలగిరి :** తిరుమలగిరి మండలం తాటిపాముల గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో



ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు నాయిని కృష్ణ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టుకోని తేమ శాతం 17 శాతం మించకుండా తాలు లేకుండా ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రానికి తీసుకవచ్చి ప్రభుత్వ మద్దతు ధర క్వింటాల్‌కు ఏ గ్రేడ్ రూ.2320, బి గ్రేడ్ రూ.2300 పొందాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయిని నర్సయ్య, రైతులు బోయపల్లి కిషన్, నాయిని మల్లయ్య, ఉపేందర్, రాములు, మహిళా సంఘం నాయకులు కవిత, అంజమ్మ, వెంకటగిరి, నరసింహ, రైతులు వివోఏ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



**నూతనకల్ :** రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, పిఎస్ చైర్‌పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డిలు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన 3 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడంతో పాటు మండల పరిధిలోని ఎర్రపహాడ్, దిర్శనపల్లి, అలుగునూరు, తాళ్ల సింగారం, యడవల్లి, వెంకేపల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని దళారుల చేతికి అప్పగించి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన, ఆరబెట్టిన,తేమ శాతం కలిగిన ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు (ధర క్వింటాకు 2320)ను పొందాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని,తేమ శాతం కలిగిన ధాన్యాన్ని వెంట వెంటనే కాంటాలు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో సునీత, మండల పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి,ఏపీఎం రమణాకర్, ఏ ఈ ఓ లు జానయ్య, మౌనిక, సాయి ప్రసాద్,సీసీలు ముత్తయ్య, సరస్వతి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి బంటు బద్రి, నాయకులు భూరెడ్డి సంజీవరెడ్డి, బండపల్లి సాగర్, మధు, లింగాల రామచంద్రయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ పసల వెంకన్న యాదవ్, గుగులోతు కృష్ణ నాయక్,పన్నాల రమా మల్లారెడ్డి, తొనకునూరి సైదులు గౌడ్, వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

**తుంగతుర్తి :** మండల పరిధిలోని అన్నారం, వెలుగుపల్లి, బండరామారం, మంచిగా



తండా, కొత్తగూడెం, గుడి తండా గ్రామాల్లోని ధాన్యపు కొనుగోలు కేంద్రాలను డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, మార్కెట్ వైస్ చైర్మెన్ చింతకుంట్ల వెంకన్నలు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాసన సభ్యులు మందుల సామెల్ ఆదేశానుసారం ప్రారంభించడం జరిగిందని అన్నారు. రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలని అన్నారు. రైతులు ధాన్యాన్ని ఎండబెట్టి తాలు లేకుండా పట్టి వరి ధాన్యపు కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధర పొందాలని కోరారు. ఏ గ్రేడ్ 2320 రూపాయలు, బి గ్రేడ్ 2300 రూపాయల ప్రభుత్వ మద్దతు ధర పొందాలని తెలిపారు. వరి ధాన్యపు కొనుగోలు కేంద్రాల నిర్వహణ సిబ్బంది రైతులకు అందుబాటులో ఉంటూ వారికి అవసరమైన సౌకర్యాలను కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మెన్ మోడం శ్రీలత, డైరెక్టర్ భిక్షంరెడ్డి, సిఈఓ వందనపు వెంకటేశ్వర్లు, జై భీమ్ మండల కోఆర్డినేటర్ మాచర్ల అనిల్, గ్రామశాఖ అధ్యక్షులు కుంచాల ప్రవీణ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మిట్టగడుపుల అనుకు, కుంచాల శ్రీనివాస్‌రెడ్డి, పెద్దబోయిన అజయ్, కొండ రాజు తదితరులు పాల్గొన్నారు.

**ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి**





చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండల పరిధిలోని పలు గ్రామాలతో పాటు వెలిమినేడు గ్రామంలో సహకార సంఘాల ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశంతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాటి మీడియాతో మాట్లాడుతూ రైతులకు కొనుగోలు కేంద్రాలను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచుతామని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం కార్యక్రమంను జిల్లాలో అమలు చేస్తున్నామని, జిల్లాలోని రైతులు సన్న బియ్యం పండించడానికి ఎక్కువ ఆసక్తి చూపుతున్నారని అన్నారు. ఇప్పటివరకు జిల్లాలో 384 కొనుగోలు సెంటర్లను ఏర్పాటు చేశామని ఇప్పటికీ 250 కేంద్రాలను ఐకెపి, సహకార సంఘాల ద్వారా కొనుగోలు ప్రారంభించామని అన్నారు. నకిరేకల్ నియోజకవర్గంలో సహకార సంఘాల ద్వారా 50 సెంటర్లను ఏర్పాటు చేసి కొనుగోలు చేస్తున్నామన్నారు. ప్రభుత్వం చొరవతో కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యంలో తేమను పరీక్షించడానికి ఆటోమేటెడ్ ప్యాడి క్లీనర్ యంత్రాలను ఏర్పాటు చేశామన్నారు. కొనుగోలు కేంద్రంలో ఎంత వరి ధాన్యం సేకరించారో అంతే ధాన్యం రైస్ మిల్లులో ఎటువంటి కోతలు లేకుండా రైస్ మిల్లుల వద్ద ఏఈని, టెక్నికల్ స్టాఫ్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. బ్రాహ్మణ వెల్లంల ఎత్తిపోతల పథకం ద్వారా ఆయకట్టులో భూములకు నీటి సరఫరా చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వెలిమినేడు పిఏసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమా రెడ్డి, మాజీ సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతటి నరసింహ గౌడ్, సుర్కంటి సత్తిరెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## స్వర్ణగిరిలో శ్రీ వేంకటేశ్వర స్వామి వారి

# నిత్య కళ్యాణ మహోత్సవం



భువనగిరి, మేజర్‌న్యూస్ : అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది.సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మ వారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువు తీరినట్టి గోపృష్ఠ దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి వేయి నామాల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కొరకు సుదర్శన నరసింహ హవనం నిర్వహించారు.బుధవారం సందర్భంగా స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య పాదారవిందములకు ఒక వంద ఎనిమిది బంగారు అష్టదళ పద్మ పుష్పాలతో,శ్రీ స్వామివారికి అష్టోత్తర శతనామాలతో అష్టదళ పాదపద్మార్చన సేవ చేయడం జరిగింది.భక్తులు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ఆనంద పరవశులైనారు. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్నఖచిత స్వర్ణాభరణాలతో, పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని అర్చక స్వాములు అంగరంగ వైభవంగా నిర్వహించారు.భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా తిలకించారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30కు అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య భక్తి గీతాలాపనలతో శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు.అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో శ్రీ స్వామివారిని అర్చించి మహా మంగళ హారతులు సమర్పించారు. భక్తులు నయన మనోహరంగా శ్రీవారిని దర్శించి ఆనంద పరవశ అయినారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

# ముందస్తు బడిబాట కార్యక్రమం

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మర్రిగూడ హైస్కూల్ సంబంధించి మండల కేంద్రంలో ముందస్తు బడిబాట కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు కళా శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థుల నూతన అడ్మిషన్లకి బడిబాట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లే విద్యార్థిని విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఇంటింటికి వెళ్లి తల్లిదండ్రులకు వివరించారు. ప్రైవేట్ పాఠశాల కంటే దీటుగా నాణ్యమైన సృజనాత్మకతతో కూడిన విద్యాబోధన ప్రభుత్వ పాఠశాలలలో ఉంటుందని తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ ఫర్జానా, బాలరాజు, నీలిమ, రేణుక, సుమనాదేవి, వేదవతి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# కొండపైన హస్తకళ విక్రయశాలను ప్రారంభించడం సంతోషంగా ఉంది

## రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరక్టర్ శైలజా రామయ్యర్



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : హస్తకళలను ప్రోత్సహించేందుకే స్వామివారి క్షేత్రంలో "గోల్కొండ హస్తకళా విక్రయశాల"ను అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యశాఖ ముఖ్యకార్యదర్శి, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరక్టర్ శైలజా రామయ్యర్ తెలిపారు. రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల్లో గల హస్తకళలను ప్రదర్శించి స్వామివారిని దర్శించుకునే భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలన్నదే తమ లక్ష్యమని చెప్పారు. బుధవారం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామివారి దేవస్థానం కొండపైన రాష్ట్ర హస్తకళా అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గోల్కొండ హస్తకళల విక్రయశాలను రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వామివారిని దర్శించుకునే భక్తులు హస్తకళలతో రూపొందించిన వస్తువులను కొనుగోలు చేసి ఉపాధి కల్పనకు కృషి చేయాలని కోరారు. పెంబర్తి హస్తకళలు, ఉడ్ కార్వింగ్‌తో రూపొందించిన బొమ్మలు, ఇతర హస్తకళ చిత్రాలు అందుబాటులోకి తీసువచ్చినట్లు తెలిపారు. కొండపైన హస్తకళ విక్రయశాలను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఇందుకు సహకరించిన దేవాలయ అధికారులు, హస్తకళల అభివృద్ధి సంస్థ ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హస్తకళల అభివృద్ధి సంస్థ ఓఎస్‌డీ భాష, మసూద అలీ, వేణుగోపాల్, గాయత్రి, సుల్తానా, శ్రీపాణి, మహేందర్ రావు, ఆలయ ఈఓ భాస్కర్‌రావు, డీఈఓ దోర్బల భాస్కరశర్మ పాల్గొన్నారు.

## డిఆర్‌డిఏ, సెర్ఫ్ ఆధ్వర్యంలో

# సలీమా కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



నూతనకల్, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గుండ్ల సింగారం గ్రామానికి చెందిన షేక్ సలీమా ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదంలో శరీరం కాలిపోవడంతో, ఆ క్రమంలోనే తన భర్త ఆమెను విడిచి మరొక వివాహం చేసుకోవడంతో ఆమెకు చికిత్స చేయుటకు తన వద్ద ఉన్న డబ్బును మొత్తం ఖర్చుపెట్టినా ఆమెకు పూర్తిస్థాయిలో వైద్యం అందక మంచానికే పరిమితం కాగా దైనందిన కార్యక్రమాలు భారం కావడంతో తన ఇద్దరు పిల్లలు ఆమెకు సఫర్యలు చేస్తూ బడికి వెళ్లలేక ఇంటి వద్దే ఉండి పోయారు.ఈ విషయం తెలుసుకున్న శ్రీనిధి క్రెడిట్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ (సిఎస్ఆర్) కార్యక్రమం కింద బెన్వాలేంట్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం చేయుటకు డిఆర్‌డిఓ డిఆర్డిఏ ఆదేశాల ప్రకారం గ్రామ సంఘము నుండి సలీమా కుటుంబ వివరాలు తీసుకొని డిఆర్‌డిఓ శ్రీనిధికి ప్రపోజల్స్ పంపించడంతో విషయం తెలుసుకున్న ఎండి శ్రీనిధి 25 వేల రూపాయల చెక్ ను శాంక్షన్ చేయగా బుధవారం తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి సలీమాకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో సునీత, పిఏసిఎస్ చైర్ పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, ఆర్ఎం శ్రీనిధి, ఏపీఎం రామనాకర్,ఏఎం శ్రీనిధి,సీసీలు, వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

# పలు కార్యక్రమంలో పాల్గొన్న కందుకూరు జైవీర్ రెడ్డి







గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : బుధవారం గుర్రంపోడ్ మండలం కొప్పల్ గ్రామంలో శ్రీరామనవమి జాతర మహోత్సవం సందర్భంగా నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి సీతారామ స్వామి దేవాలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి రథోత్సవంలో పాల్గొని, కొప్పోలు గ్రామంలో ఐకెపి పిఎసిఎస్ ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి ప్రారంభించి, జునుతుల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ధాన్యానికి మద్దతు ధర చెల్లించేందుకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందన్నారు. సన్న ఒడ్లు పండించేందుకు రైతులకు రూ.500 బోనస్ కూడా ఇస్తుందని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్లు ప్రతి నియోజక వర్గానికి 3500 ఇండ్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందన్నారు. సాగర్ నియోజకవర్గానికి అదనంగా 1500 ఇండ్లు కావాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కోరడం జరిగింది. మంత్రి శ్రీనివాస్ రెడ్డి, సానుకూలంగా స్పందించారని తెలిపారు. మొదటి విడుతల ఇందిరమ్మ ఇండ్లు రానివారు నిరాశ చంద వద్దని, మళ్లీ విడతలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు వస్తాయని తెలిపారు. రాష్ట్రంలోని రైతుల ఆర్థిక అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ జె.శ్రీనివాస్ డిసిఓ పాత్య నాయక్, మండల అధ్యక్షుడు తగ్గుల్ల సర్వయ్య,పిఎసిఎస్ చైర్మన్ యాదవ రెడ్డి, మాజీ ఎంపీపీలు జెడ్పిటిసిలు, మాజీ సర్పంచులు, ఉప సర్పంచులు, పిఎసిఎస్ డైరెక్టర్లు, మండల నాయకులు యువ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమాడ వీధుల్లో జోడు సేవ

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో బుధవారం సుప్రభాతంతో కైంకర్యాలు మొదలై శయనోత్సవముతో ముగిశాయి. వార్షిక బ్రహ్మోత్సవాలు ముగియడంతో బుధవారం ఆర్జిత సేవలు పునః ప్రారంభం ఉదయం బాల భోగం స్వామి వారి అభిషేకము చేశారు. ఉదయం ఏడు గంటలకు దర్శనాలు ప్రారంభమైనాయి. ఉదయం నారసింహ హోమం, నిత్య కళ్యాణం ప్రధానాలయంలో నిర్వహించారు. అనంతరం 12 గంటలకు స్వామివారి నివేదన అనగా ఆరగింపు అనంతరం దర్శనాలు ప్రారంభం సాయంత్రం వేళ స్వామి అమ్మ వారి జోడు సేవ రాత్రి 7 గంటల 30 నిమిషములకు స్వామివారి అమ్మవారికి సహస్రనామార్చన రాత్రి 8:15 నిమిషములకు దర్శనాలు ప్రారంభం రాత్రి 9 గంటలకు స్వామివారికి ఆరగింపు అనగా నివేదన రాత్రి 9 గంటల 45 నిమిషములకు ద్వారబంధన. బుధవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఖజానా 13,37,470.



# మే 20న జరిగే దేశవ్యాపిత సమ్మెను జయప్రదం చేయండి

## - సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం పిలుపు



భువనగిరి, మేజర్‌న్యూస్ : భారతదేశంలో ఉద్యోగ, కార్మికులను కట్టు బానిసత్వంలోకి నెట్టే కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని దుంపల మల్లారెడ్డి భవనంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు అధ్యక్షతన జిల్లా వర్క్ షాప్ జరిగింది. ఈ సందర్భంగా దాసరి పాండు, కల్లూరి మల్లేశంలు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పోరాడి సాధించుకున్న కనీస వేతనాలు చట్టం, ఉద్యోగ భద్రత చట్టం, 8 గంటల పని విధానం, సంఘం పెట్టుకునే హక్కు, సంఘటితంగా పోరాడే హక్కు సమ్మె హక్కు తదితర అనేక చట్టాలన్నీ లేబర్ కోళ్లతో ఆవిరి అయిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. బడాపెట్టుబడుదారులకు, యజమానులకు అనుకూలంగా తీసుకొచ్చిన నాలుగు కార్మిక కోడ్‌లు వెనక్కి తీసుకునేదాకా కార్మిక వర్గం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సంపన్న వర్గాల ఆస్తులు రోజురోజుకు పెరుగుతున్నాయని ఉన్నారు. ఈ విషయం పోర్బ్స్, హురున్ సంస్థల ప్రకటించిన ప్రపంచ ధనవంతుల జాబితాను చూస్తే అర్థమవుతుందని తెలిపారు. దేశ సంపదనంతా బడా బాబులకు బడా పారిశ్రామికవేత్తలకు అప్పచెప్పేందుకు కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పనిచేస్తుందని విమర్శించారు. గత పది సంవత్సరాల కాలంలో కార్పొరేట్ లకు 16 లక్షల 35 వేల కోట్లు ఎన్‌పిఏ పేరుతో మాఫీ చేశారని గుర్తుచేశారు. నిత్యావసరాల ధరలు ఆకాశాన్ని అంటాయని, ప్రజల ఆదాయాలు పెరగడం లేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు.ఆకలితో అలమటించే జనం పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. 11 జాతీయ కార్మిక సంఘాలు మే 20న జాతీయ సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయని, ప్రైవేటీకరణ విధానాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత కుల, మత, విభజన రాజకీయాలు ఊపందుకున్నాయని దేశాన్ని విచ్ఛిన్నం చేస్తున్నాయని విమర్శించారు. దేశ ఐక్యత కోసం, సమగ్రత కోసం కార్మిక వర్గం కులం మతం ప్రాంతాలను పక్కకు పెట్టి ఐక్యంగా ముందుకు రావాలని, మే 20న జరిగే దేశవ్యాపితంగా కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ జిల్లా వర్క్ షాప్‌లో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు యండి పాషా, గొరిగే సోములు, జిల్లా సహాయకార్యదర్శులు మాయ కృష్ణ, సుబ్బురు సత్యనారాయణ, సిలివేరు రమాకుమారి, గడ్డం ఈశ్వర్, జిల్లా కమిటీ సభ్యులు బొడ్డుపల్లి వెంకటేశం, పోతరాజు జహంగీర్, పైళ్ల గణపతిరెడ్డి, పొట్ట యాదమ్మ, మంచాల మధు, దేవేందర్ రెడ్డి, జిల్లా నాయకులు చెక్క రమేష్, తూటి వెంకటేశం, సంగి రాజు, కృష్ణ, వెంకటేష్, మల్లేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండా వద్ద సుందరీకరణకు

# 433 గజాల స్థలం బహుకరణ



కోదాడ, మేజర్ న్యూస్ : కోదాడ పట్టణంలోని వాయల సింగారం రోడ్డులో ఇండియన్ వెటరన్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 100 అడుగుల జాతీయ జెండా సుందరీకరణకు దాత కత్తి భగత్ అవసరమయ్యే 433 గజాల స్థలాన్ని కూడా ఇండియన్ వెటరన్ ఆర్గనైజేషన్ బాధ్యులకు భూమికి సంబంధించిన పత్రాల ను అందజేసి తనలో ఉన్న దేశభక్తిని చాటుకున్నారు. గతంలో జాతీయ జెండా ఏర్పాటుకు 101 గజాల స్థలాన్ని భగత్ ఇచ్చినారు అని తెలిపారు. ఈ సందర్భంగా దాత భగత్‌ను ఐవివో బాధ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇండి యన్ వెటరన్ ఆర్గనైజేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు డాక్టర్ గుండా మధుసూదన్ రావు, పాట్రన్ డాక్టర్ జగని ప్రసాద్, కోశాధికారి వెంకన్న, యూత్ వింగ్ ప్రెసిడెంట్ సేకు శ్రీనివాసరావు, పిఆర్వో సేకు రమేష్, సెక్రటరీ సెంట్రల్ గోవిందు నవీన్, కోఆర్డినేటర్ బెలిదే భరత్ కుమార్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ షేక్ రహీం తదితరులు పాల్గొన్నారు.